క్లుప్తంగా

వర్షంలో విద్యుత్ సిబ్బంది విధులు

తాంసి: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తాంసి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేసే 33 కేవీ విద్యుత్ లైన్ పలు చోట్ల దెబ్బతింది. విద్యుత్ శాఖ ఏడీ శ్రావణ్ కుమార్, తాంసి ఏఈ మనోజ్, సిబ్బందితో కలిసి జోరుగా వర్షంలోనూ మరమ్మతులు చేపట్టి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

సబ్ మార్కెట్‌యార్డుకు భూమి కేటాయింపు

బజార్‌హత్నూర్: బోథ్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని పిప్రి గ్రామంలో 126 సర్వే నంబర్‌లో ఐదు ఎకరాల స్థలం సబ్ మార్కెట్‌యార్డుకు భూమి కేటాయిస్తూ బుధవారం కలెక్టర్ రాజార్షిషా ఉత్తర్వులు జారీ చేశారు. బజార్‌హత్నూర్ మండలం రైతులకు బోథ్ వ్యవసాయ మార్కెట్ దూరభారం కావడంతో పిప్రి గ్రామాన్ని దత్తత తీసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మండల వాసులు సబ్ మార్కెట్ యార్డు కావాలని విన్నవించుకున్నారు. దీంతో సబ్‌మార్కెట్ యార్డు మంజూరు చేశారు.

జాతీయస్థాయికి ఎదగడం అభినందనీయం

నార్నూర్: ఏజెన్సీ ప్రాంతంలోని ఒక మారుమూల గ్రామం నుంచి నిరుపేద కుటుంబానికి చెందిన ఆదివాసీ గిరిజన యువతి పెందూర్ దీపాలక్ష్మి జాతీయస్థాయి పుస్తక రచయితగా ఎదగడం ఆదివాసీ సమాజానికి గర్వకారణం అని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందూర్ సంతోష్ అన్నారు. బెంగళూర్‌లో ఐదు రోజులపాటు జాతీయ పుస్తక రచయిత శిక్షణ కార్యక్రమాన్ని ముగించుకుని స్వగ్రామానికి వచ్చిన ఆమెను గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జుగ్నాక కేశవ్ రావు, శంకర్, గ్రామస్తులు రవీందర్, నాగేందర్, జగన్నాథ్, శేఖర్, రాజేందర్, దేవయాని పాల్గొన్నారు.

యాంత్రీకరణ వైపు మొగ్గు చూపాలి

సాత్నాల: రైతులు యాంత్రీకరణ వైపు మొగ్గు చూపాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ అన్నారు. గురువారం భోరజ్ మండలం దత్తత గ్రామం లేఖర్‌వాడలో వ్యవసాయ డ్రోన్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో కూలీల సామర్థ్యాన్ని, కూలీల కొరతను అధిగమించేందుకు యాంత్రికరణ ఆవశ్యకత అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డా.మోహన్ దాస్, నాగరాజు, రామ్మోహన్, ఏఈవో సుమిత, ఫీల్డ్ అసిస్టెంట్ షబ్బీర్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

ఆదిలాబాద్: ఆదిలాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ఆలయాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్ కాలనీలో గల శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం షెడ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీజేపీ నాయకులు లాలా మున్నా, జోగు రవి, ఆకుల ప్రవీణ్, మనోజ్ పవార్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రదర్శన

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీతో పాటు పలు గ్రామాల్లో వార్డుల వారీగా ప్రచురించిన ఓటరు జాబితాను గురువారం నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఈవో సంజీవ్‌రావు, సిబ్బంది శంకర్ లాల్ జైస్వాల్, ఇదిష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'ఆది కర్మయోగి' పథకంతో సంక్షేమం


మాట్లాడుతున్న జాదవ్ అంబాజీ

ఉట్నూర్‌రూరల్: గిరిజనులలో వెనుకబడి ఉన్న వారికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించేందుకు ఆది కర్మయోగి పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జాదవ్ అంబాజీ అన్నారు. గురువారం ఉట్నూర్ కుమురం భీం కాంప్లెక్స్‌లోని పీఎంఆర్‌సీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బ్లాక్ మాస్టర్స్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. గిరిజనులకు విద్య, వైద్యం, తాగునీరు, పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ఆది కర్మయోగి పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీవో పీవీటీజీ మెస్రం మనోహర్, ఐటీడీఏ ఈఈ తానాజీ, అర్క జగన్, వసంతరావు, పార్థసారథి, దేవరావ్ పాల్గొన్నారు.


సాత్నాల: తర్ణం బ్రిడ్జి నుంచి పొంగి పొర్లుతున్న వరద


తాంసి: వరదనీటిని పరిశీలిస్తున్న తహసీల్దార్ లక్ష్మి


బజార్‌హత్నూర్‌లో..


జైనథ్: ఇంట్లోకి వచ్చిన వరద

దంచికొట్టిన వాన

- ఉప్పొంగిన వాగులు, వంకలు
- స్తంభించిన జనజీవనం
- కొట్టుకుపోయిన రోడ్లు, వంతెనలు

సాక్షి, నెట్‌వర్క్: ఆదిలాబాద్ వ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. గురువారం ఒక్క రోజే 48.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి పట్టణంలోని సుభాష్‌నగర్, కృష్ణానగర్, దుర్గానగర్ లోలెవల్ వంతెనలపై వరద నీరు ప్రవహించింది. పట్టణంలోని ప్రధాన చౌక్‌ల్లోని రోడ్లన్ని పూర్తిగా జలమయమయ్యాయి. భుక్తాపూర్ కాలనీకి చెందిన అజీముద్దీన్ అనే వ్యకి ఇంటి గోడ పూర్తిగా కూలిపోయింది. మున్సిపల్ కమీషనర్ సీవీఎన్ రాజు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు.


ఉట్నూర్‌రూరల్: ఉధృతంగా ప్రవహిస్తున్న మానిక్‌గూడ వాగు

- తలమడుగు మండలంలోని సుంకిడి భీమన్న వాగు, తలమడుగు పెద్దవాగు, దేవాపూర్ గ్రామ సమీపంలోని వాగు, జోర్లీ వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. దేవాపూర్ చెరువు సమీపంలో రహదారి కోతకు గురవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. శివారులోని పత్తి, సోయా నీట మునిగింది.
- ఉట్నూర్ పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లోకి వరదనీరు చేరింది. ఇంట్లోని సామగ్రి, పూర్తిగా తడిచింది. కాంగ్రెస్ నాయకులు, అధికారులు పలు చోట్లలో సహాయక చర్యలు చేపట్టారు. వంకతుమ్మ, నర్సాపూర్, మానిక్‌గూడ గ్రామాల వాగులు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.
- భీంపూర్ మండలంలోని నిపాని వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సును సిబ్బంది నిలిపివేశారు. మండలాల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.
- నార్నూర్ మండలంలోని బారికరావుగూడ, ధన్నుగూడ, చిత్తగూడ గ్రామాలు భారీ వర్షాల కారణంగా బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నాయి. గాదిగూడ మండలంలోని కొలమ వైపు వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో పాటు రోడ్డు కోతకు గురైంది. డొంగర్‌గావ్, చిత్తగూడ, కట్టగూడ గ్రామాలకు వెళ్లే రోడ్లు దెబ్బతిన్నాయి. పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో గంగాసింగ్ ఆదేశాలు జారీ చేశారు.
- జైనథ్ మండల కేంద్రంలోని పలు కాలనీలోకి వరద నీరు చేరింది. ధాన్యం, సామగ్రి పూర్తి తడిసిపోయింది. సోయా, పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి.
- భోరజ్ మండలంలో భారీ వర్షాలతో వాగులు వంకలు పొర్లి పొంగుతున్నాయి. దీంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. తర్ణం వాగుపై ఉధృతంగా ప్రవహిస్తోంది. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. గిమ్మ వాగు వరద నీరుతో బ్రిడ్జిపై నుంచి పొంగిపొర్లడంతో కేదార్పూర్, కోరట, అకొలి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.
- బజార్‌హత్నూర్ మండలంలో భారీ వర్షం కురవడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. బజార్‌హత్నూర్, కొలారి, కొలాంగూడ, భూతాయి, చింతలసాంగ్వి, మోర్కండి, మాడగూడ, కొత్తపల్లి గ్రామాల్లో వరద నీరు ఇళ్లల్లోకి చేరింది. పంటలు నీటమునిగాయి.
- తాంసి మండల కేంద్రంలోని వాగుతో పాటు వామన్‌నగర్ వాగు, హస్నాపూర్ వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పొన్నారి లో లెవల్ వంతెనపై మునిగిపోయింది. ఆయా గ్రామాల్లో వరద ప్రవాహాన్ని తహసీల్దార్ లక్ష్మి పరిశీలించారు. వర్షానికి తాంసితో పాటు భీంపూర్ మండలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.
- ఇచ్చోడ మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 11 గంటలకు దాదాపుగా అరగంట పాటు కురిసిన వర్షానికి రోడ్లన్ని జలమయం అయ్యాయి. గాయత్రి జలపాతానికి వెళ్లే గుండివాగు వద్ద వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు స్తంభించాయి.


కైలాస్‌నగర్: హరిఓంనగర్‌లో కొట్టుకుపోయిన వంతెన

కొట్టుకుపోయిన గొర్రెలు, మేకలు

సాత్నాల: మండలంలో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరదల బీభత్సానికి రామాయి గ్రామానికి చెందిన అస్టక్ సుభాష్ అనే రైతు 4 గొర్రెలు, 2 మేకలు వరదలో కొట్టుకుపోయి చనిపోయాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పార్డి గ్రామ సమీపంలో మేకలు మేపేందుకు వెళ్లి, తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా వాగు ప్రవాహం పెరగడంతో ప్రమాదం చోటు చేసుకుంది. వీటి విలువ దాదాపు రూ. 60 వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.


మృతి చెందిన గొర్రెలను పరిశీలిస్తున్న తహసీల్దార్


ఇచ్చోడ: పొంగిపొర్లుతున్న గుండివాగు


గాదిగూడలో..


భీంపూర్: నిలిచిపోయిన రాకపోకలు


తలమడుగు: దేవపుర్ చెరువు వద్ద కోతకు గురైన రోడ్డు

'సాక్షి' ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

ఆదిలాబాద్: వినాయక చవితిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని వినాయక్ చౌక్ శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో 'సాక్షి' ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సాక్షి స్టాఫ్ రిపోర్టర్ కృష్ణకాంత్ గౌడ్, హిందూ సమాజ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపెల్లి హన్మాండ్లు, రిపోర్టర్లు వినోద్, రవి, సతీష్ రెడ్డి, అరుణ్ రెడ్డి, వెంకటేశ్, రాజు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ఏపీఎం వెంకట్‌రెడ్డి బజార్‌హత్నూర్ గ్రామ మహిళలకు 200 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీసీ తొట్ల శంకర్, పురుషోత్తం, గంగయ్య, జమున, దేవిదాస్, నారాయణ, సంతోష్ పాల్గొన్నారు.


మట్టి గణపతులు పంపిణీ చేస్తున్న 'సాక్షి' సిబ్బంది

నార్నూర్: ఐకేపీ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌జీ, వీవో గ్రూపులకు బుధవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ రాథోడ్ మధుకర్ చేతుల మీదుగా 10 మట్టి వినాయక విగ్రహాలను మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, ఐకేపీ ఏపీఎం రాజారాం, సీసీ శ్రీరామ్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మథుర సమాజ అభివృద్ధికి కృషి

నేరడిగొండ: మథుర సమాజ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. జిల్లా మథుర సమాజ నూతన కమిటీ సభ్యులు బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులు తమ సమాజ స్థితిగతులు, తమ ప్రధాన లక్ష్యమైన ఎస్టీ జాబితాలో చేర్చడం ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో సాబ్లే అమర్ సింగ్, పడవల్ ఫత్తు సింగ్, అజడే కేవల్ సింగ్, పడవల్ నానక్ సింగ్, సాబ్లే సంతోష్ సింగ్, నిస్తే దిగంబర్, హుషార్ సింగ్, సాబ్లే నానక్ సింగ్, పాచ్చు సింగ్, ప్రతాప్ సింగ్, సరిచంద్ పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని కృపా అందరిపై ఉండాలి

విఘ్నేశ్వరుని కృపా నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. వినాయక చవితి సంధర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం వినాయకుడి ప్రతిమను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.


సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గంగమ్మ ఒడికి చిట్టి గణపతులు

ఆదిలాబాద్: కొలుదీరిన చిట్టి వినాయకులు గురువారం గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. చాందా వాగు వద్ద చిట్టి గణపతిలకు హారతి ఇచ్చి పూజలు నిర్వహించి, గణపతి బప్పా మోరియా పుడ్చా వర్షీ లౌకర్ యా అంటూ చిట్టి వినాయకులకు వీడ్కోలు పలికారు. చిన్నారులు తమ తల్లిదండ్రులతో పాటు చిన్ని గణపయ్యలను తీసుకొని రావడంతో సందడి వాతావరణం నెలకొంది.

ఇచ్చోడ: మండలంలోని సిరిచెల్మలో గురవారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఇళ్లలో ప్రతిష్ఠాపించిన వినాయక విగ్రహాలను గురువారం ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేసి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.


సిరిచెల్మలో నిమజ్జనం చేస్తున్న గ్రామస్తులు

మోసం చేసిన వ్యక్తిపై కేసు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షీద్‌నగర్‌కు చెందిన మహ్మద్ అజీమ్ అనే వ్యక్తిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మాదస్తు అఖిల్ కుమార్‌కు అజీమ్ తాను నూతనంగా గాంధీనగర్‌లో నిర్మిస్తున్న ఇంటిని విక్రయిస్తానని రూ.2 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. జూన్‌లో రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. రిజిస్ట్రేషన్ చేయకపోగా, తీసుకున్న డబ్బులు కూడా తిరిగి ఇవ్వకపోవడంతో బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

పరామర్శ

ఆదిలాబాద్: భోరజ్ మండలం డోల్హారా వద్ద జాతీయ రహదారి 44 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జైనథ్ సీఐ సాయినాథ్‌ను ఎమ్మెల్యే పాయల్ శంకర్ గురువారం పరామర్శించారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

నేరడిగొండ: మండలంలోని బోరిగామ గ్రామానికి చెందిన రాథోడ్ బిక్కునాయక్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ పవన్, నానక్ సింగ్, రవీందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, దేవేందర్ రెడ్డి, గులాబ్ ఉన్నారు.

కొలువుదీరిన గణనాథులు


ఇచ్చోడ: రెడ్డికాలనీలో ప్రతిష్ఠించిన గణపతి


కైలాస్‌నగర్: పూజలు చేస్తున్న కంది శ్రీనివాస రెడ్డి

ఇచ్చోడ/తలమడుగు/కైలాస్‌నగర్/ఇంద్రవెల్లి/నేరడిగొండ/ తాంసి: జిల్లా కేంద్రంతోపాటు ఊరూరా గణనాథులు బుధవారం కొలువుదీరాయి. అందంగా అలకరించిన మండపాల్లో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఉండ్రళ్లు, పిండి వంటలు చేసి, గణపయ్యకు సమర్పించారు. పాడిపంటలు సంమృద్ధిగా పండాలని, కుటుంబం సభ్యులు ఉండాలని వేడుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవభవన్‌లో ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో మట్టి గణపతులు పంపిణీ చేశారు.


ఇంద్రవెల్లి: రాంనగర్‌లో ప్రతిష్ఠించిన గణపతి


నేరడిగొండ: కుమారి గ్రామంలో..

ప్రతిఒక్కరికీ పొదుపు ఖాతా ఉండాలి

ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరికీ పొదుపు ఖాతా ఉండాలని నాబార్డ్ ఎఫ్ఎల్‌సీ రాంరెడ్డి, ఇంద్రవెల్లి ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ మెస్రం కోసేరావ్‌లు అన్నారు. గురువారం మండలంలోని ఈశ్వర్‌నగర్‌లో నాబార్డ్ మరియు ఏడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంక్ సేవలపై అవగాహన కల్పించారు. ఖాతాదారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాథోడ్ శారద, గ్రామస్తులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో పీడీఎస్‌యూ రాష్ట్ర జీపుజాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో జీపుజాత పర్యటిస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, రవీందర్, రాకేశ్, తుకారం, తదితరులు పాల్గొన్నారు.


జీపుజాత ప్రారంభిస్తున్న నాయకులు